సేంద్రియ సాగులో ఆదర్శం

- 20ఏళ్లుగా సేంద్రియ సాగు చేస్తున్న కొక్కలకొండ నిమ్మయ్య
- భూసారం పెంచుతూ..భూ మాతను కాపాడుతూ మన్ననలు పొందుతున్న రైతు

యాదగిరిగుట్ట రూరల్ : సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ భూసారం పెంచతూ, భూ మాతను కాపాడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన కొక్కలకొండ నిమ్మయ్య. పశువుల పేడను .. పచ్చిరొట్టె ఎరువులను మాత్రమే వాడి అధిక దిగుబడులు సాధిస్తున్నాడు. అంతరించిపోతున్న దేశీయ వరి రకాలను కాపాడడంతో పాటు, రసాయన మందులు లేని ఆహారాన్ని భవిష్యత్ తరాలకు అందించడం కోసం కృషి చేస్తున్న నిమ్మయ్యపై ప్రత్యేక కథనం.



చొల్లేరులో సేంద్రియ పద్ధతిలో నిమ్మయ్య సాగు చేస్తున్న వరి పొలం

2005 నుంచి సేంద్రియ సాగులో..

చొల్లేరు గ్రామానికి చెందిన కొక్కలకొండ నిమ్మయ్య 2005 నుంచి గ్రామంలో తనకున్న పది ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తున్నాడు. రసాయనాలను దూరం పెట్టి, కేవలం పశువుల పేడను .. పచ్చిరొట్టె ఎరువులను మాత్రమే వాడుతున్నానని చెబుతున్నాడు. జీలుగ, గైరీసీడియా ఆకులతో పొలాన్ని వారం రోజుల పాటు మురగ బెట్టి, ఆ ఆకులను పొలంలోనే తొక్కించేసి ఆ తర్వాత విత్తన సాగును ప్రారంభిస్తానని.. ఎకరానికి 7 ట్రాక్టర్ల పేడను పొలంలో చల్లుతానని .. పొలానికి యూరియాకు బదులుగా వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసి వాటిని ఎరువుగా వాడుతున్నట్లు పేర్కొన్నాడు. పంటలకు ఏవైనా పురుగులు ఆశిస్తే వేప నూనెను పిచికారి చేయిస్తానని సేంద్రియ పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో ఆశించిన లాభాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన వరి పంట క్వింటాల్‌కి రూ. 8 వేలు వరకు ఉంటుందని చెబుతున్నాడు.

ప్రభుత్వం ప్రోత్సహించాలి



సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేయడాన్ని ప్రోత్సహించి ప్రోత్సాహకం అందజేయాలి. సేంద్రియ పంట లకు గిట్టుబాటు ధర కల్పించాలి. రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. ఆరోగ్యకరమైన, రుచికరమైన బియ్యం సేంద్రియ వ్యవసాయ పంటల నుంచి లభిస్తుంది. సేంద్రియ సాగును పెంచేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– కొక్కలకొండ నిమ్మయ్య, రైతు, చొల్లేరు

ఉత్తమ రైతు అవార్డు..

నిమ్మయ్య చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులను చూసి 2017 జూన్ 21న ఆయనకు పద్మశ్రీ డాక్టర్ ఎమ్‌వీ రావు ఫౌండేషన్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు, సంయుక్తంగా కలిసి ఉత్తమ రైతు అవార్డును అందజేశారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి : ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, గర్భిణులు, ప్రసవాలు సంఖ్య గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ శారు. ఆస్పత్రిలో అటెండెన్స్, ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. గురువారం రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. గత నెలలో పీహెచ్‌సీలో ఎన్ని నార్మల్ డెలివరీలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో డెలివరీ అయిన వారి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ఆస్పత్రిలో కల్పించిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి పావనీ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



భువనగిరి : వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం కలెక్టర్ హనుమంతు రావు తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, లెంకల గీతారెడ్డి, జూనియర్ అసిస్టెంట్, సంతోష్, మహేందర్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

స్వర్ణగిరీశుడికి తిరుప్పావడ సేవ



తిరుప్పావడ సేవ నిర్వహిస్తున్న అర్చకుడు

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం స్వామి వారికి ఆలయ అర్చకులు తిరుప్పావడ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారికి 450 కిలోల అన్నప్రసాదం, లడ్డు, వడలను నైవేద్యంగా సమర్పించారు. అంతకు ముందు స్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన సేవ, నిత్య కళ్యాణ మహోత్సవం, భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం తిరువీధి ఉత్సవం నిర్వహించారు.

డయల్ 100పై అవగాహన

భువనగిరిటౌన్ : పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డయల్ 100పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమెన్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ అర్జునయ్య మాట్లాడుతూ పబ్లిక్ ప్రదేశాలలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల ఇచ్చే తినుబండారాలు తీసుకోవద్దని.. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే 100కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కష్ణ, ఏఎస్‌ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి, కానిస్టేబుల్ హరీష్, ఉమెన్ కానిస్టేబుల్స్ తిరుపతమ్మ, రజిత పాల్గొన్నారు.

భువనగిరి రైల్వే స్టేషన్‌ను ఆధునీకరించాలి

భువనగిరి : భువనగిరి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలో చేర్చి అధునీకరించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరి రైల్వే స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం స్టేషన్ జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కమిటి సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణకార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, వెంకటేష్, బాలకృష్ణ, సుందర్, ఈర్ల రాహుల్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

చింతకుంట కట్ట పరిశీలన

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని చింతకుంట కట్టను గురువారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అదే విధంగా చింతకుంట కట్టను తహసీల్దార్ వీరాబాయి, ఆర్‌ఐ సుధాకర్‌రావులు పరిశీలించారు.

మూసీ నది..

మోత్కూరు : మండలంలోని పొడిచేడు, నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామాల మధ్య గల మూసీ నది బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని గురువారం తహసీల్దార్ పి.జ్యోతి పరిశీలించారు. వరద ప్రవాహంలో రాకపోకలు సాగించొద్దన్నారు. ఆమె వెంట ఆర్‌ఐ జె.సుమన్ ఉన్నారు.

హైవేపై వాహనాల రద్దీ



హైవేపై బారులుదీరిన వాహనాలు

చౌటుప్పల్ : హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై గురువారం వాహనాల రద్దీ నెలకొంది. వివాహాలు, ఇతర శుభకార్యాలు ఉండడంతో పాటు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు వరుస సెలవులు ఉండడంతో హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్తుండడంతో జాతీయ రహదారి రద్దీగా మారింది. స్థానిక బస్‌స్టేషన్‌లో సైతం ప్రయాణీకులతో కిటకిటలాడింది. సమయానికి బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామ శివారులో మినీ డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 10 ఆవులను బీజేపీ నాయకులు గురువారం పట్టుకున్నారు. అనంతరం పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో వారు ఆవులను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలించారు.

నూతన కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం : మండల కేంద్రంలో లంబాడీ హక్కుల పోరాట సమితి విద్యార్థి విభాగం నూతన కమిటీ ఎన్నికను గురువారం ఎన్నుకున్నారు. లంబాడీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా ఇస్లావత్ క్రిష్ణ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా దేవేందర్ నాయక్, యువజన అధ్యక్షుడిగా మాలోత్ పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాలోత్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా దీరావత్ స్వామి, కార్యదర్శిగా రాహుల్ నాయక్,యువజన విభాగం అధ్యక్షుడిగా దీరావత్ అవినాష్ నాయక్, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జయరామ్, నర్సింహను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గిరావత్ రవి నాయక్, శేఖర్ నాయక్, అరుణ్ నాయక్, దేవేందర్ నాయక్, నాయక్, రమేష్ నాయక్ రాజు, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

బీజేపీ చేతిలో కీలు బొమ్మగా మారిన ఈసీ

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: ఈసీ బీజేపీ చేతిలో కీలు బొమ్మగా మారిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆరోపించారు. యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం రాత్రి ఓటు చోర్.. గద్దె చోర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో రాజ్యాంగాన్ని కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. దొంగ ఓట్లతో ప్రధాని నరేంద్రమోడీ గద్దెనెక్కారని విమర్శించారు. దీనికి నిదర్శనం ఈసీ 65లక్షల ఓట్లును తొలగించడమేనన్నారు. మోదీని గద్దె దించే వరకూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు భిక్షపతి, నాయకులు నీలం వెంకటస్వామి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, చీర శ్రీశైలం, గుండు జ్యోతి, ముక్కెర్ల మల్లేశం, మాదార్ గౌడ్, గుండు నర్సింహగౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఐలయ్య

మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

అడ్డగూడూరు : మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శేష గిరిరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనలో మోత్కూరును నియోజకవర్గ కేంద్రం చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, కలిమెల నర్సయ్య, ఇన్‌చార్జ్ అనంతుల దేవంజీ, మండల అధ్యక్షుడు సైదులు, శివార్ల శ్రీనివాస్, యత్స్యగిరి,జహంగీర్ , ఆంజనేయులు , వెంకన్న, అయిలయ్య, వేణు, రజిత పాల్గొన్నారు.



అడ్డగూడూరు : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



రోడ్డుపై ఏర్పడిన గుంతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండల కేంద్రం నుంచి భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్బీ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట నాయకులు పాశం సత్తిరెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, ఉలిపే మల్లేశం, పలుసం సతీష్, ఉద్దగిరి భాస్కర్, గరిసె రవి, చిలుగురి సత్తిరెడ్డి, దేశిరెడ్డి వీరారెడ్డి, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, మైసోల్ల ప్రవీణ్, అండ్ బీ అధికారులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కరిస్తామని కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ రామలింగం అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో ఆయన పర్యటించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ లయిఖ్అహ్మద్, నాయకులు జబ్బార్, మజహార్, చాంద్, నవీన్, ఆగయ్య పాల్గొన్నారు.

28 వరకు గడువు

భువనగిరిటౌన్ : భువనగిరి, ఆలేరు పట్టణాల్లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లలో ప్రవేశాలకు ఈనెల 28వ తేదీ వరకు గడువు ఉందని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. ప్రవేశాలకు సంబంధించి రూపొందించిన పోస్టర్‌ను గురువారం భువనగిరిలో ఆవిష్కరించారు. అనంతరం మెప్మా సిబ్బందికి ఏటీసీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ కేపీ జయ, అధికారులు అబ్దుల్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాసాల వెంకటేష్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిస్తాం

భువనగిరి : అమరుడు రాసాల వెంకటేష్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగిస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్వహించిన రాసాల వెంకటేశం దశదిన కర్మ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, ఏశాల అశోక్, దయ్యాల నర్సింహ, కుమార్, వెంకట్‌రెడ్డి, రాజేశ్వరీ, అంజయ్య, ముత్యాలు, కృష్ణ పాల్గొన్నారు.

24 గంటల పాటు వైద్యసేవలు అందించాలి

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు వైద్యసేవలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ కోరారు. గురువారం పీహెచ్‌సీ తనిఖీకి వచ్చిన ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుమన్ కళ్యాణ్‌కు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం సుమన్ కళ్యాణ్ ఆస్పత్రిలో రిజిస్టర్లు, మందుల నిల్వను పరిశీలించారు.

అదుపుతప్పి కారు ఫల్టీ

సంస్థాన్ నారాయణపురం: కారు అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో ఒకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం రాత్రి సంస్థాన్‌నారాయణపురం మండలంలో చోటుచేసుకుంది. కారు మునుగోడు వైపు వెళ్తుండగా.. కొత్తగూడెం శివారులో యూ టర్న్ వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. కారులో ఉన్న వ్యక్తికి గాయాలవడంతో ఆస్పత్రికి తరలించారు.

జెల్ల వెంకటేశం మృతి తీరనిలోటు

చౌటుప్పల్ రూరల్: మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెల్ల వెంకటేశం మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో జరిగిన వెంకటేశం అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొని నివాలర్పించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ పాల్గొన్నారు.

ఆలయ ఆర్చి నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయ ఆర్చి నిర్మాణ పనులను గురువారం సీపీఎం మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ ప్రారంభించారు. తన భార్య, మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత జ్ఞాపకార్థం ఆర్చి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సందగళ్ల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సురేందర్‌రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, దండ అరుణ్‌కుమార్, విప్లవ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, తొర్పునూరి రవి, వర్కాల రవి, వెంకటేశం, గణేష్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

రాజాపేట : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని రేణికుంట గ్రామంలో గురువారం జరిగింది. వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రైతు దాసరి స్వామికి చెందిన పాడి గేదె మేత వేస్తుండగా సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ. లక్ష ఉంటుందని.. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

బ్రిడ్జి నిర్మించాలి

వలిగొండ : మండలంలోని ప్రొద్దుటూరు – వర్కట్‌పల్లి మధ్య గల మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం ప్రొద్దుటూరు సమీపంలో గల మూసీ నదిలో వరద ప్రవాహాన్ని పరిశీలించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో దుబ్బ లింగం, ఏలే కృష్ణ, వలస లింగం, పలుసం బాలయ్య,బత్తుల నరసింహ, భూమి బాలశంకర్, బొడ్డు శంకర్, పెద్దబోయిన భీమరాజు, వేణు, ధనుంజయ, నరసింహ, ముత్తయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలి

భూదాన్‌పోచంపల్లి : స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బస్వయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, మండల ఉపాధ్యక్షులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, బోదాసు మల్లేశ్, ప్రధాన కార్యదర్శులు ముద్దం హరీష్, చేరాల లింగయ్య, బీజేవైఎం మండల, పట్టణ అధ్యక్షుడు చంద్రవాస్‌యాదవ్, బడుగు శ్రీకాంత్, ప్రభాకర్, సీత లక్ష్మయ్య, భగవాన్, భిక్షపతిచారి, గుర్రాల శ్రీకాంత్, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, మరాటి విజయలక్ష్మి, ఎడ్ల రాము, చేకూరి మల్లేషం, శ్రీధర్ గౌడ్, తిరుమలేష్, బీసు మధు, నల్ల మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న, శివ, శశికళ, నేహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, బచ్చన బోయిన దేవేందర్, జక్కలి రాజు, బూస శ్రీనివాస్, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, భాస్కర్ నర్సింహ, భిక్షం తదితరులు ఉన్నారు.

ఆలేరు : పట్టణంలో గురువారం రైల్వేగేట్ నుంచి బస్టాండ్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరులో..

అమెరికా బెదిరింపులకు భారత్ లొంగొద్దు

చౌటుప్పల్ : అమెరికా బెదిరింపులకు భారత్ లొంగొద్దని సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గురువారం జరిగిన సీపీఎం మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమెరికా సుంకాల పెంపుతో భారతదేశ వస్తువులు విదేశాలలో అధిక ధరలకు విక్రయించాల్సి వస్తుందన్నారు. ట్రంప్ విధిస్తున్న సుంకాల పెంపుపై కేంద్ర ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కల్లూరి మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, గోశిక కరుణాకర్, గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, అంతటి అశోక్, తడక మోహన్, నందీశ్వర్, కొండె శ్రీశైలం, దశరథ, శ్రీను, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేషం, రేష్మ, సుదర్శన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

వాహనాల తనిఖీలు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. వైకుంఠద్వారం వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. స్వాతంత్య్ర వేడుకల నేపథ్యంలో వాహనాలను తనిఖీ చేపట్టినట్లు సీఐ భాస్కర్ తెలిపారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

చౌటుప్పల్ రూరల్: ఆస్పత్రికి తరలిస్తుండగా గర్భిణి అంబులెన్సులో ప్రసవించింది. ఈ సంఘటన చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బిహార్ రాష్ట్రానికి చెందిన మీనాక్షి కుటుంబం కొన్ని సంవత్సరాల క్రితం దండుమల్కాపురం గ్రామానికి వలస వచ్చింది. గురువారం తెల్లవారుజామున మీనాక్షికి పురిటినొప్పులు రావడంతో భర్త 108కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. సిబ్బంది మీనాక్షిని చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్సులోనే పురుడు పోశారు. ఆడబిడ్డకు జన్మనిచ్చిందని, తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు అంబులెన్సు సిబ్బంది తెలిపారు.

యాదగిరి క్షేత్రంలో సంప్రదాయ పూజలు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో గురువారం సంప్రదాయ పూజలను అర్చకులు నిర్వహించారు. వేకువజామునే ఆలయాన్ని తెరచిన అర్చకులు శ్రీస్వామి అమ్మవార్లకు సుప్రభాతం జరిపించారు. అనంతరం స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులకు నిజాభిషేకం, తులసీ దళాలతో అర్చన వంటి పూజలు చేపట్టారు. ముఖ మండపంపై భాగంలోని ఉత్తర దిశలో ఉన్న మండపంలో శ్రీసుదర్శన నారసింహ హోమం, గజ వాహన సేవ, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం వంటి కైంకర్యాలను భక్తులచే నిర్వహించారు. ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన మూర్తుల కు అష్టోత్తర పూజలు భక్తులచే జరిపించారు. పూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



శ్రీసుదర్శన నారసింహ హోమాన్ని నిర్వహిస్తున్న అర్చకుడు

రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం) : ఈ నెల 20 నుంచి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు అన్నారు. గురువారం మండలకేంద్రంలో మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుసమని హరిశ్చంద్ర, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, నాయకులు బత్తిని నరేష్, నయిమ్, యాస బుచ్చిరెడ్డి, జక్క దయాకర్‌రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం , పంజాల వెంకటేశం, మజ్జిగ నర్సయ్య, కాలె యాదగిరి, ఉప్పల క్రాంతి, యాస సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాల మహోత్సవం



రామన్నపేట : బోనాల మహోత్సవంలో పాల్గొన్న నాయకులు



వలిగొండ : బోనాలతో ముదిరాజ్ కులస్తులు

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు, వెల్లంకి, కక్కిరేణి గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. శివసత్తులు పూనకాలతో యువకులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీ రాజ్, ఎడ్ల మహేందర్‌రెడ్డి, పిట్ట కృష్ణారెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి,నకిరేకంటి మొగులయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, తాటిపాముల శేఖర్,బర్ల బాబురావు, మిర్యాల మల్లేశం, వనం సత్తయ్య, ఎడ్ల నరేందర్‌రెడ్డి, కర్రె రమేష్, అయిటిపాముల పెద్దులు, వనం చంద్రశేఖర్, గరికె సత్యనారాయణ, గంగాపురం యాదయ్య, గొలుసుల ప్రసాద్,పాలెం స్వామి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో గురువారం పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుంగమట్ల బిక్షం, శంకరయ్య, సోమనబోయిన సతీష్, బోళ్ల రాం చెంద్రమ్, కూర వెంకటేష్, సాయిమల్లు, సోమనబోయిన రమేష్, కూర నర్సింహ, రాజు, పిట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : కక్కిరేణిలో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

భువనగిరిలో వికసించిన బ్రహ్మ కమలం



బ్రహ్మ కమలం

భువనగిరి టౌన్ : ఏడాదికి ఒక్కసారే పూసే బ్రహ్మ కమలం భువనగిరి పట్టణంలోని నెహ్రూ రోడ్‌లో గల దాత్రస్ దయాకర్ పద్మ ఇంట్లో బుధవారం రాత్రి వికసించింది. హిమాల య పర్వతాల్లో సహజంగా కనిపించే ఈ అరుదైన మొక్కను కొన్నేళ్లుగా దయాకర్‌పద్మ త మ ఇంట్లో పెంచుతున్నారు. శ్రావణమాసంలో తమ ఇంట్లో ఈ బ్రహ్మ కమలం వికసించడంతో ఆ దంపతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.